ఈనాడు
THE HEART AND SOUL OF ANDHRA PRADESH

Friday, April 9th, 2010

# అఖిల భారత టెన్నిస్ టోర్నీ



వేర్వేరు గ్రూపుల్లో పాల్గొన్న కెవిన్, సాయికృష్ణ, ఆంధ్రా ఆటగాడు అపరూపరెడ్డి, జయచంద్రన్

బెంగళూరు, ఏప్రిల్ 8 (న్యూస్‌టుడే): జేఐఆర్ఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న అఖిలభారత ఏఐటీఏ టెన్నిస్ సీరిస్ పోటీల అండర్-12 బాలుర విభాగంలో ఆంధ్రా ఆటగాడు సీడ్ నెం.2 అపరూపరెడ్డి సెమీస్‌కు చేరుకొన్నారు. బాలికల విభాగంలో ఆంధ్రా క్రీడాకారిణి పి.శ్రీవాణిరావు ఫైనల్‌కు చేరుకొంది. అండర్-14 బాలికల విభాగంలో స్థానిక నెం.1 క్రీడాకారిణి నూపుర్‌ఉమాశంకర్, సీడ్‌నెం.4 శ్వేతాశ్యామ్యుయల్ ఫైనల్‌కు దూసుకెళ్లారు. బాలుర విభాగంలో కర్ణాటకకు చెందిన టాప్ సీడ్ ఆటగాడు కిశన్‌ఆండ్రిజోస్ బాలుర విభాగంలో ఫైనల్‌కు దూసుకెళ్లారు.

అండర్-12 గ్రూపులో జరిగిన సెమీఫైనల్‌లో ఆంధ్రా ఆటగాడు అపరూపరెడ్డి 7-6, 6-2 స్కోర్‌తో ప్రాణేష్ (తమిళనాడు) పై గెలుపొంది ఫైనల్‌కు చేరుకొన్నారు. బాలికల విభాగంలో సెమీస్‌లో పి.శ్రీవాణిరావు 6-3, 6-4 స్కోర్‌తో రెండోసీడ్ తన్మయి పట్నాయిక్ (ఒరిస్సా) పై నెగ్గింది.

గురువారం జరిగిన తొలి సెమీఫైనల్‌లో నూపుర్ ఉమాశంకర్ 6-2, 6-1 స్కోర్‌తో ఆంధ్రాకు చెందిన శ్రీవాణిరావు పై విజయం సాధించగా, మరొక సెమీస్‌లో సీడ్ క్రీడాకారిణి శ్వేత 7-6, 7-6 స్కోర్‌తో రెండోసీడ్ కావ్యాకుమార్ పై గెలుపొందారు. బాలుర విభాగంలో జరిగిన తొలి సెమీఫైనల్‌లో టాప్‌సీడ్ కిశన్ 6-0, 6-1 స్కోర్‌తో మిత్రుడు ప్రతీక్ పై నెగ్గితే, సీడ్ నెం.6 హేమంత్ 6-4, 7-6 7-6 స్కోర్‌తో ధృవ పై గెలుపొందారు.